# ఆలోచించి ఓటెయ్యాలి

◆ **ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

బాలానగర్, నవంబర్ 22 : గతంలో కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు పాలన ఎట్లుండే.. ఇప్పుడు కేసీఆర్ సర్కార్ పాలన ఎట్లున్నదని జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయ్యాలన్నారు. మండలంలోని గౌతాపూర్, బోడజానంపేట, నామ్యాతండా, వనమోనిగూడ, బిల్డింగ్ తండా, హేమాజీపూర్, నేలబండతండా, అప్పాజిపల్లి, పల్గుమీదితండా, బోడగుట్టతండా, పెద్దరేవల్లి, మొదంపల్లి, ఏడుగుట్టలతండాలతో పాటు ఆయా తండాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా డప్పు చప్పట్లు, మహిళలు మంగళహారతులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం అభ్యర్థి ఎవరో తెలియని కాంగ్రెస్ నాయకుల ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.



రాజాపూర్ : ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### బీఆర్ఎస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు

జడ్చర్లటౌన్, నవంబర్ 22 : జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలతో పాటు నాయీబ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. తమ సంఘం తరపు న బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలను గురించి పొందుపర్చిన కరపత్రాలను ఎమ్మెల్యేచేతుల ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్చర్ల మండలాధ్యక్షుడు ప్రకాశ్, మండల ప్రధానకార్యదర్శి భీమయ్య, వెంకటేశ్, పాల్గొన్నారు.



బాలానగర్ : గౌతాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 22 : 55 ఏండ్లు అధికారంలో అధికారంలో ఉండి అభివృద్ధి చేయడం చేతకానీ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేదో చేస్తామాని చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపూర్, కుచ్చర్‌కల్, చెన్నవెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వచ్చేవి కష్టాలేనని బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేయాలన్నారు. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందలాంటే కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, అనంద్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, శ్రీశైలం, వెంకట్రామ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నర్సింహనాయక్, వెంకట్‌రెడ్డి, ముస్తాఫా, శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

◆ **ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

జడ్చర్ల, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపే కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి చెందుతుందని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఉదండాపూర్, మున్సిపాలిటీలోని ఫజల్‌బండ, తదితర కాలనీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే 50ఏళ్లు వెనక్కివెళ్లినట్లవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఆగిపోతుందన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కారుగుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు.

# గడప గడపకూ గులాబీ సేన



దేవరకద్రలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మూసాపేట : వేములలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోలతో బిజీ
- పట్టణాలు, పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ

**మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూకుడు పెంచారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విస్తృతంగా పర్యటిస్తున్నది. మహబూబ్‌నగర్, జడ్చర్ల, హన్వాడ, రాజాపూర్, బాలానగర్, నవాబ్‌పేట, మిడ్జిల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోల ద్వారా బిజీబిజీగా ఉన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.**

**- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, నవంబర్ 22**

### బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు


భూత్పూర్, నవంబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. బుధవారం ఆమె మండలంలోని కరివెన గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేసి కొత్త సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా, రైతులకు సకాలంలో ఎరువులను సరఫరా చేయడం, 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం, పండిన పంటను మద్దతు ధరతో అధికారులే కొనడం వంటి పథకాలను అమలు చేశారు. మండలంలోని కరివెనకు కురుమూర్తిరాయ రిజర్వాయర్‌ను మంజూరు చేయడం, పనులను పూర్తిచేయడం చాల గొప్ప విషయమన్నారు. అందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే బలపర్చాలని కోరుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, యాదిరెడ్డి, బాల్‌రెడ్డి, బాలేమియ్య, ప్రతాప్, మల్లయ్య పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

బాలానగర్, నవంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించి గెలిపిద్దామని టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో నాయీబ్రాహ్మణ, రజక సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల నియోజకవర్గ అభ్యర్థి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



జడ్చర్ల : 24వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి



దేవరకద్రరూరల్ : దమగ్నాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మూసాపేట : అడ్డాకులలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



రాజాపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



జడ్చర్లటౌన్ : చైతన్యనగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్



భూత్పూర్ కరివెనలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల



రాజాపూర్ : తిర్మలాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు